ఆకట్టుకున్న మహతి వీణాకచేరి

వీణాకచేరిలో పాల్గొన్న కళాకారులు

రవీంద్రభారతి, జూన్ 15 : మహతి వీణ విద్యాలయం వార్షికోత్సవం సందర్భంగా 'వీణ కచేరి సరస్వతి వందన' పేరిట రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా త్యాగరాయ గానసభ స్థాపకులు, ఓరుగంటి ఆనంద్‌మోహన్, చక్రవర్తి డి. శ్రీనివాస్, విద్వాన్ మణి లక్ష్మీనారాయణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మైథిలీ కిడంబి విద్యాలయం స్థాపించి మొదటి వార్షికోత్సవాలను దిగ్విజయంగా జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. సంగీత రంగంలో విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సభకు ముందు సంగీత కళాకారులు దివ్య గాయత్రి, మనస్విని, మేఘనా, తేజస్విని, శేషు మణి, శారద, కవిత భవాన, శ్రీహిత హర్షిత మనోజ్ఞ అలేఖ్య, కార్తీక్ లు ముందుగా సరస్వతీ నమోస్తుతే, మహా గణపతిమ్ తో కర్ణాటక సంగీత కచేరిని ప్రారంభించి మోహన కల్యాణి, తిలానాతో ఉత్సాహభరితంగా ముగించారు.మృదంగంపై విద్యాసాగర్, రిథమ్ ప్యాడ్స్ పై శివరాం అనుసంధానం అందించారు. కార్యక్రమంలో మైతిలీ, కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎం. విజయ్‌కుమార్ తదితరులుపాల్గొన్నారు.

కేసీఆర్‌బాటలో ప్రజలకు నిరంతర సేవలు

ఠాకూర్ జీవన్‌సింగ్‌ను సన్మానిస్తున్న పార్టీ నాయకులు

మెహిదీపట్నం, జూన్ 15 : తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ సీఎం కేసీఆర్ బాటలో ప్రజలకు నిరంతరం సేవలందిస్తూనే ఉంటానని కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్ అన్నారు. ఆదివారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ నాయకులు గున్నాల రంగారెడ్డి, సత్యనారాయణ గౌడ్ ముత్యాల భాస్కర్ పట్లూరి రఘు తదితరులు జీవన్ సింగ్‌ను సన్మానించారు.

శుభాకాంక్షలు

తెలంగాణా ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా కురుమ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కురుమ యువత అధ్యక్షుడు తూముకుంట అరుణ్ కుమార్ బట్టి విక్రమార్కకు పుష్ప గుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

– అబిడ్స్, జూన్ 15

విద్యారంగానికి విద్యార్థులే వారధులు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

కాచిగూడ, జూన్ 15: విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యత ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి దోహదపడుతుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. భావసార్ క్షత్రియ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 49వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 7 నుంచి 10 పదో తరగతిలో మెరిట్ మార్కులు సాధించిన 400 మంది పేద విద్యార్థులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నోట్‌బుక్స్, బ్యాగులతోపాటు స్టేషనరీని భావాస్కర్ భవన్ కమ్యూనిటీ హాల్‌లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలేరు హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యారంగానికి కీలకమైన వారధులని ఆయన అన్నారు. విద్యకు మద్దతు ఇచ్చే సంస్థలు సమాజాభివృద్ధికి మూల స్తంభాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ఇతర రంగాలపై దృష్టి సారించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమేశ్ జిటానే,అమర్ నాథ్, అశ్విన్ పటాంగే, కృష్ణ తండ్లే, మధుసూదన్, సత్యనారాయణ, రాజేశ్వర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● మాజీ మంత్రి ఎస్. వేణుగోపాలాచారి

జబర్దస్త్ నటుడు నవీన్‌ను సత్కరిస్తున్న వేణుగోపాలాచారి

రవీంద్ర భారతి, జూన్ 15: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నేడు వాతావరణ కాలుష్యం పెరుగుతోందని దానివల్ల పలు ఉపద్రవాలు సంభవించి కోట్ల జీవులకు ప్రాణ హాని కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్లోబల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేణుగోపాలాచారి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జయ జయ హే తెలంగాణ గీతం నేడు తెలంగాణ నేల పై నిత్యం ప్రతిధ్వనిస్తుందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో వాతావరణ పారిశుధ్యం పర్యావరణ పరిరక్షణ కూడా భాగమేనన్నారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. ప్రజలకు అవగాహనతో పాటు చైతన్యవంతులను చేస్తుందన్నారు. భారత్ వరల్డ్ రికార్డ్స్ స్థాపకుడు రమణారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. సామాజిక ప్రయోజన కార్యక్రమాలు, కళల ద్వారా ప్రచారం చేయాలని కోరారు. అనంతరం నాట్య గురువులు శ్రీపాద, ధనలక్ష్మి, కల్యాణి శేఖర్, అనూష, నేహా పట్నాయక్, తేజశ్రీ, సంగీత గురువులు కల్యాణి భువనేశ్వరి, శిరీష రమణి శిష్య బృందం తెలంగాణ ఉద్యమ, పర్యావరణ పరిరక్షణ ప్రబోధిత జానపద శాస్త్రీయ, సంప్రదాయ నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో జబర్దస్త్ నటులు పటాస్ ప్రవీణ్ గడ్డం నవీన్, సంఘ సేవకుడు కదిరి వెంకట రమణారావు, చకిలం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవంలో పాల్గొన్న వినాయక దయానంద్ దంపతులు

ముగిసిన పోచమ్మ ఆలయ వార్షికోత్సవాలు

మెహిదీపట్నం, జూన్ 15 : కార్వాన్ నియోజకవర్గంలో డివిజన్ ఇబ్రహీంబాగ్‌లో ఉన్న జమదగ్ని సమేత పోచమ్మ తల్లి ఆలయంలో రెండు రోజులపాటు జరిగిన ఆరో వార్షికోత్సవాలు ఆదివారం వైభవంగా ముగిశాయి. ఆదివారం అమ్మవారి కల్యాణోత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ వినాయక దయానంద్, అర్చకులు రఘునాథచార్యులు, వసంత్ కుమార్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాండురంగం, శ్రీనివాస్, వినాయక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండ బోనాలకు రావాలని ఆహ్వానం

ఎమ్మెల్సీ కవితకు ఆహ్వాన పత్రం అందజేస్తున్న గోల్కొండ బోనాల కులవృత్తుల సంఘం సలహాదారు సాయిబాబాచారి, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ చారి తదితరులు

మెహిదీపట్నం, జూన్ 15: తెలంగాణ ఆషాఢ బోనాల ప్రారంభం సందర్భంగా గోల్కొండలో జరగనున్న మహంకాళి బోనాల ఊరేగింపు కార్యక్రమానికి రావాలంటూ ఎమ్మెల్సీ కవితకు బోనాల కుల వృత్తుల సంఘం సలహాదారు బి. సాయి బాబా చారి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కుల వృత్తుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ చారి, పూజారి సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

తాళ్లగడ్డ యువజన సంఘం నూతన కమిటీ

తాళ్లగడ్డ యువజన సంఘం నూతన కమిటీ ప్రతినిధులు

కార్వాన్, జూన్15: తాళ్లగడ్డ యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం హనుమాన్ ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. నూతన ముఖ్య సలహాదారుడిగా గిరి వాసుదేవ్, సలహాదారులుగా ఎన్. దుర్గాదాస్,ఏ. రాజగోపాల్, కోకా భద్రయ్య, గురజాల చంద్రమోహన్, ఏ రాజగోపాల్, అధ్యక్షుడిగా బూసనెల్లి అరుణ్ కుమార్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా గొట్టె సందేశ్‌కుమార్, సాతెల్లి శంకర్, గిరిహరినాథ్, బి. క్రిష్ణ , ఆకుల ఆదిత్య, ప్రధాన కార్యదర్శిగా గుండారపు హన్మంత్‌రావు, కోశాధికారిగా ఆకుల రాజేశ్, వ్యవస్థాపక కార్యదర్శిగా ఆకుల రఘువీర్, సాంస్కృతిక కార్యదర్శులుగా గిరి సంతోష్, కోకా క్రాంతికుమార్, సంయుక్త కార్యదర్శులుగా ఆకుల శివకుమార్, గిరి మల్లికార్జున్, ఎన్. దుర్గాదాస్, గోదా మధుసుదన్, చెన్ను రాంబాబు, కె. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు బూసనెల్లి అరుణ్ కుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. తాళ్లగడ్డ బస్తీ అభివృద్ధి, ఆలయాల అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తమ పై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన బస్తీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

రోగులకు పండ్లు పంపిణీ

కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బీజేవైఎం అంబర్‌పేట అసెంబ్లీ కన్వీనర్ కంచనపల్లి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో నల్లకుంట ఫీవర్ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీచేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద గౌడ్, నాయకులు రమేశ్‌యాదవ్, కృష్ణా గౌడ్, శ్యామ్‌రాజ్, దామోదర్‌నాయుడు, రవీందర్‌గౌడ్, సర్సింగ్‌యాదవ్, గోపాల్, గణేశ్, జగన్, రాజురెడ్డి, శ్రీకాంత్, రాజేశ్, రాకేశ్, రాజ్ శేఖర్, రమేశ్ పాల్గొన్నారు.

– అంబర్‌పేట, జూన్ 15

బాగ్‌అంబర్ పేటలో వికసిత్ భారత్ సంకల్ప సభ

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కృష్ణ యాదవ్

అంబర్‌పేట / కాచిగూడ, జూన్ 15 : భారతీయ జనతా పార్టీ బాగ్ అంబర్ పేట డివిజన్ అధ్యక్షుడు పి. నాగరాజు చారి ఆధ్వర్యంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పాటు చేసి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రెడ్ బిల్డింగ్ వద్ద వికసిత్ భారత్ సంకల్ప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేసి మోదీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సంకల్పం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్ హాజరయ్యారై మాట్లాడుతూ.. మోదీ చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అలాగే సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీ కృష్ణ గౌడ్ ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చిని రమేశ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధికార ప్రతినిధి ఈ.ఎస్. ధనంజయ, మాజీ కార్పొరేటర్ అడపా చంద్రమౌళి నాతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాచిగూడలో.. పేదల సంక్షేమానికి ప్రధాని నరేంద్ర మోదీ పాటుపడుతున్నాడని మాజీ మంత్రి కృష్ణ యాదవ్ అన్నారు. ఆదివారం బర్కత్‌పురా కాశీరామ్‌జీరాలో కాచిగూడ కార్పొరేటర్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి హాజరై మాట్లాడుతూ.. పేదల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, సుభాష్‌పటేల్, అరవింద్, కృష్ణకుమార్, నందకిషోర్ యాదవ్, చిట్టి శ్రీధర్, సంతోష్, సూర్య ప్రకాశ్‌సింగ్, లావణ్య, వరలక్ష్మి, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

మాట్లాడుతున్న ఏఆర్ఐఏ యూనివర్సిటీ మ్యూజిక్ ప్రొఫెసర్ డా. శేషులత

రవీంద్రభారతి, జూన్ 15 : తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఏ.ఆర్.ఐ.ఏ.యూనివర్సిటీ మ్యూజిక్ ప్రొఫెసర్ డా. శేషులత విశ్వనాథ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ రాధికా సంగీత నృత్య అకాడమీ ఆధ్వర్యంలో నెల నెలా కళారాధన 39వ సంచిక సంగీతం, నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతి లోని సమావేశం మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డా. శేషులత విశ్వనాథ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు చిన్నతనం నుంచి తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాలని సూచించారు. రాధికా సంగీత నృత్య అకాడమీ విద్యార్థులను సంగీత, కళా రంగంలో ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సభకు ముందు సంగీత కళాశాల ఆలపించిన సంగీత భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు కర్ణాటక సంగీత గురువుబోనాల రాధాకృష్ణ శ్రీఅన్న మాచార్య ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు కర్ణాటక సంగీత గురువు ప్రణవ్, పసుమర్తి సాయి, నర్సింహ, నాట్యరత్న మాధభూషిణి రమణీ సిద్ధి పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

క్రిష్ణవేణి

కార్వాన్, జూన్ 15 : ఓ యువతి అదృశ్యమైన ఘటన టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ అభిషేక్ తెలిపిన వివరాల ప్రకారం.. గుడిమల్కాపూర్ ప్రాంతానికి చెందిన మహేందర్ సింగ్, గీతా రాజ్‌పుత్‌ల నాల్గవ కూతురు క్రిష్ణవేణి డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుంది. ఇదిలా ఉండగా ఈ నెల 4వ తేదీన మెహిదీపట్నంలోని ఎంఎస్ కళాశాలలో పరీక్ష రాసేందుకు వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో తల్లిదండ్రులు అంతటా వెతికినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో టప్పాచబుత్రా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అచూకీ తెలిసిన వారు 9948447787కు సంప్రదించాలని ఏఎస్ఐ తెలిపారు.

కార్మికులకు జరిగిన మోసంపై విచారణ జరిపించాలి

కవాడిగూడ, జూన్ 15: తెలుగు సిని మా కాస్ట్యూమ్ యూనియన్‌లో హౌసింగ్ పేరుతో కార్మికులను మోసం చేసిన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులను శిక్షించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేశ్ డిమాండ్ చేశారు. తెలుగు సిని మాలో కాస్ట్యూమ్ కార్మికులకు ఇంటి స్థలాలు ఇప్పిస్తామని వసూలు చేసిన డబ్బులు ఖర్చుచేసి భూమి కొనకుండా కార్మికులను మోసం చేసిన యూనియన్ నాయకులపై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం సినిమా కాస్ట్యూమ్ కార్మికులు ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలుగు సినిమా కాస్ట్యూమ్ కార్మికులను మోసం చేసిన యూనియన్ అధ్యక్షుడు వాసు, కార్యదర్శి నరసింహారావు, కోశాధికారి రాంబాబులపై తక్షణమే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 20 ఎకరాల భూమి కొనుగోలు చేస్తున్నామని కార్మికులకు మాయమాటలు చెప్పిన యూ నియన్ నాయకులు.. చివరకు 16 ఎకరాలే కొన్నామని, అందులో 13 ఎకరాలే మిగిలిందని, మిగతాది కబ్జాకు గురైందని అం టున్నారని తెలిపారు. 13 ఎకరాల్లో ఏడెకరాలే అగ్రిమెంట్ చేసుకుని అందులో ఐదు ఎకరాలే ఉన్నట్లు అధ్యక్ష, కార్యదర్శితో పా టు కోశాధికారులు మోసపూరిత మాటలు చెబుతున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని బాధితులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే పోలీసులతో విచారణ జరిపిస్తామని ఇచ్చినప్పటికీ ఎలాంటి విచారణ జరపకుండా కేసు విచారణ మూసేయడం అన్యాయమన్నారు.

రోడ్డుపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎప్పుడు తొలగిస్తారు

శ్రీనివాస్‌నగర్‌లో రోడ్డుపై ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

అంబర్ పేట, జూన్ 15 : బాగ్ అంబర్ పేట డివిజన్ లోని శ్రీనివాస్ నగర్ స్ట్రీట్ నంబర్-14 సాయినగర్‌లో రోడ్డుపై ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పక్కనే ఉన్న శ్మశానవాటికలోకి మార్చడంలో సంబంధిత విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇందు కోసం ఎమ్మెల్యే నియోజకవర్గ నిధుల నుంచి ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం చినిధులు విడుదల చేయడం లేదు. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ పనులు మొదలు కావడం లేదు. దీంతో బస్తీ వాసులు నిత్యం ఇబ్బందులకు గురి అవుతున్నారు. శ్రీనివాస నగర్ కాలనీలోని 2-2-644/1/ఏ/2 ఇంటి ముందు రోడ్డుపై అధికారులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. కారు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో రోడ్డుపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను 5 అడుగుల పక్కనే ఉన్న పాముల బస్తీ శ్మశానవాటికలోకి మార్చాలని కాలనీవాసులు 2023లో విద్యుత్ శాఖ సీజీఎం, డీఈ, అంబర్‌పేట సబ్ డివిజన్ ఏడీఈకి లిఖిత పూర్వకంగా మనవి చేశారు. దీనిపై ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు సైతం విద్యుత్ అధికారులకు ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్‌పై లేఖలు రాశారు. సుదీర్ఘ కాలం తర్వాత ఈ ఏడాది మే 31వ తేదీన విద్యుత్ అధికారులు ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ కోసం ఎమ్మెల్యే సీడీపీ ఫండ్స్ ద్వారా రూ. 4,78,192 లకు ఎస్టిమేషన్ సిద్ధం చేసి హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు పంపించారు. నెలలు గడుస్తున్నా కలెక్టర్ కార్యాలయం నుంచి నిధులు మంజూరు చేయడం లేదని కాలనీవాసులు ఆరోపించారు. ఈ విషయమై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అడిగితే ప్రభుత్వం నుంచి ఫండ్స్ రాలేదని, వస్తే ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్‌కు నిధులు విడుదల చేస్తామని అంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా నూతనంగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హరిచందన దాసరి స్పందించి నిధులను మంజూరు చేయాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆహార భద్రతలో ప్యాకేజింగ్ కీలకం

సదస్సులో ప్రసంగిస్తున్న చక్రవర్తి, పాల్గొన్న ప్యాకేజింగ్ పరిశ్రమ నిపుణులు

తెలుగుయూనివర్సిటీ, జూన్ 15 : భారత దేశంలో ఆహార ఉత్పత్తుల ప్యాకేజింగ్ పరిశ్రమ అభివృద్ధి చెందుతూ ఆసియాలోనే స్థిరమైన మార్పుకు నాయకత్వం వహించగల సామర్థ్యానికి చేరుకుంటుందని ప్యాకెంజిగ్ పరిశ్రమ నిపుణుడు చక్రవర్తి ఆశాభావం వ్యక్తం చేశారు. వరల్డ్ ప్యాకేజింగ్ ఆర్గనైజేషన్(డబ్ల్యూపీఓ) ఆధ్వర్యంలో ఆసియాలో ఆహార ప్యాకేజింగ్ పరిశ్రమలో స్థిరమైన పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయడం అనే అంశంపై శనివారం జరిగిన సదస్సులో చక్రవర్తి ప్రసంగించారు. భారత దేశంలో ఆహార నష్టం సమస్యకు ప్యాకేజింగ్ పరిష్కారం ఉంది అని చక్రవర్తి ఆసియా దేశాలకు సందేశం ఇచ్చారు. భారత దేశంలో పంట కోత అనంతరం 30శాతం వృథాగా పోతుందని దీనికి కారణం తగిన ప్యాకేజింగ్ పరిశ్రమ లేకపోవడమే కారణమని అన్నారు. ప్యాకేజింగ్ పరిశ్రమ అభివృద్ధి చేయడం ఖర్చుగా పరిగణించకూడదని అన్నారు. ఆహార విలువను కాపాడే అవసరంగా పరిగణించాలని సూచించారు. అరటి నార నుంచి చెరకు పిప్పి వరకు భారత ప్యాకేజింగ్ ఆవిష్కరణలు ప్రపంచ మెప్పును పొందుతున్నాయని ఆయన గుర్తు చేశారు. పర్యావరణ అనుకూల సాంకేతిక ఆధారిత అంకుర సంస్థలు ఈ విధంగా పర్యావరణ అనుకూల ప్యాకేజింగ్ కు తోడ్పడుతున్నాయో ఈ సందర్భంగా విశదీకరించారు. ఆహార భద్రతలో ప్యాకేజింగ్ కీలకమని స్పష్టం చేశారు. ప్యాకేజింగ్ అనేది ఆహార భద్రతకు నాణ్యతకు మూల స్థంభ సాధనంగా పేర్కొన్నారు. తక్కువ ఆహార పదార్థాల వ్యర్థాన్ని కలిగించే స్థిరమైన ప్యాకేజింగ్ మార్గాలపై కార్యాచరణ ప్రణాళికలపై ఈ సమావేశంలో ప్యాకేజింగ్ రంగ నిపుణులు లూసియానా పెల్లెగ్రినో, అలి బదేరనా, డాక్టర్ జోహెనెస్ బర్గ్ పాల్గొని తమ సూచనలను అందించారు.

మహా కవి శ్రీశ్రీ జీవితాన్ని తెలుసుకోవాలి

కవాడిగూడ, జూన్ 15: మహాకవి శ్రీశ్రీ జీవితాన్ని, సాహిత్యాన్ని నేటి యువత తెలుసుకోవాలని ఆల్ ఇండియా డెమొక్రటిక్ యూత్ ఆర్గనైజేషన్(ఏఐడీవైఓ) రాష్ట్ర కన్వీనర్ తేజ అన్నారు. శ్రీశ్రీ వర్ధంతిని పురస్కరించుకొని ఆల్ఇండియా డెమోక్రటిక్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్‌పై నున్న శ్రీశ్రీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శ్రీశ్రీ రచనలు, ఆలోచనలు నేటి సమాజానికి ఎంతో అవసరమన్నారు. ఆయన రచనలు ఎంతో మంది యువకుల్లో సామాజిక బాధ్యతను రగిలించాయన్నారు. తెలుగు సాహిత్యాన్ని కొత్తపుంతలు తొక్కించిన శ్రీశ్రీ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ నాగరాజు, సభ్యులు గంగాజి శ్రీనివాస్, జానీ, దేవరాజ్, నవనీత్, యువకులు పాల్గొన్నారు.

మైనార్టీల విద్యాభివృద్ధికి కృషి

మదర్సా నిర్మాణాన్ని పరిశీలిస్తున్న మ్మెల్యే కౌసర్‌మొయినుద్దీన్

మెహిదీపట్నం, జూన్ 15: సమస్యలు పరిష్కరిస్తూ మైనార్టీ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే మహమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. ఆదివారం గోల్కొండలో నిర్మిస్తున్న మదర్సా పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనార్టీల విద్యాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నసిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఫాదర్స్ డే వేడుకలు

ఫాదర్స్ డే వేడుకలను గుడిమల్కాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర కురుమ యువత అధ్యక్షుడు తూముకుంట అరుణ్ కుమార్, కుటుంబ సభ్యులు ప్రత్యుష, సాయి సింధు లెహరి పాల్గొన్నారు.

– అబిడ్స్, జూన్ 15

బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి రావాలి..

బొల్లారం, జూన్ 15 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మజీ మంత్రి కేటీఆర్ విచారణ నిమిత్తం సోమవారం ఏసీబీ వద్దకు వస్తుండడంతో.. ఆయనకు మద్దతుగా కంటోన్మెంట్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గం టలకు ఏసీబీ అధికారుల ముందు హాజరై తన వాదనలను వినిపించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను నెరవేర్చాలని, నిర్విరామంగా ప్రజల తరపున పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్య వహరిస్తూ, వారి కక్ష సాధింపు చర్యల్లో భాగంగా మరో మారు ఈ ఫార్ములా అంశంలో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిన కారణంగా సోమవారం విచారణకు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు మద్దతుగా కంటోన్మెంట్ నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారు లు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఉద